ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం | 17 డిసెంబరు , 2024 | పేజీలు :06

# విష ఆహారం తిని గొర్రెల మృతి



**ప్రజాపక్షం / మల్లాపూర్:** మండలంలోని మొగిలి పేట గ్రామానికి చెందిన కొత్త ముక్కెర రాజన్న అనే వ్యక్తికి చెందిన గొర్రెలు విష ఆహారం తిని సోమవారం మృతి చెందాయి. రోజువారి లాగే తనకున్న గొర్రెల మందను మేత కోసం తీసుకెళ్లగా గ్రామాన్ని ఆనుకుని ఉన్న పంట పొలాల వద్ద మేపగా సాయంత్రం వేళ తిరిగి ఇంటికి వచ్చే సమయానికి అనారోగ్యానికి గురై 10 గొర్రెలు మృతి చెందాయని, మిగతా 30 గొర్రెల పరిస్థితి విషమంగానే ఉన్నట్లు సమాచారం. కాగా పశువైద్యాధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం సైతం నిర్వహించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజన్నకు గొర్రెల మందనే జీవనాధారం అని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# క్రిస్మస్ కార్నివాల్ ప్రారంభం


**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :**జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం క్రిస్మస్ కార్నివాల్ ఏర్పాటు చేశారు. జిల్లాలోని కేజిబివిల్లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ విభాగంలో శిక్షణ పొందిన విద్యార్థినులు తయారు చేసిన క్రిస్మస్ ట్రీలు, న్యూ ఇయర్ గ్రీటింగ్ కార్డులు, డెకరేషన్ హౌజ్‌లు, డెకరేషన్ బంతులు , టిష్యు పేపర్లు, శాంత క్లాస్‌లు, వులెన్ బస్కెట్లను ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్నివాల్‌ను శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలతో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందుతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తయారు చేసిన వస్తువులను ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థినుల సృజనాత్మకతను ప్రశంసించారు. ఈ సందర్భంగా కార్నివాల్‌లో ఉన్న వస్తువులను పలువురు కొనుగోలు చేశారు. ఐదు కెజిబివిల విద్యార్థినులకు రూ.1500 ను ప్రోత్సాహక బహుమతిగా సమగ్ర శిక్షా ప్లానింగ్ కో ఆర్డినేటర్ శ్రీని





వాస్ అందించారు. జోసెఫ్ అనే ఉపాధ్యాయుడు రూ.300 వెచ్చించి క్రిస్మస్ ట్రీని, సిపివో కొమురయ్య, రూ.200తో పాటు ఇతరులు పలు వస్తువులను కొనుగోలు చేశారు. కలెక్టర్ పమేలా సత్పతి ఆదేవాల మేరకు జిల్లాలోని అన్ని కెజిబివిల విద్యార్థినులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌లో శిక్షణ ఇస్తున్నామని, అందులో భాగంగా ఈ కార్నివాల్ ఏర్పాటు చేసినట్లు జెండర్ ఈక్వాలిటీ కో ఆర్డినేటర్ కృపారాణి తెలిపారు. కార్నివాల్‌ను సందర్శించి విద్యార్థినులు తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఇఒ జనార్దన్ రావు, గంగాధర, కరీంనగర్, తిమ్మాపూర్, చిగురుమామిడి కెజిబివిల విద్యార్థినులు, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్లు పద్మ, రజిత, కవిత, షబానా, సమగ్ర శిక్ష ప్లానింగ్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, సమగ్ర శిక్ష క్వాలిటీ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కలెక్టరేట్ ఎఒసుధాకర్‌లున్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల వేతనాలు చెల్లించాలి




**ప్రజాపక్షం / నస్పూర్ :**జిల్లాలోని ప్రీ మెట్రిక్ హాస్టల్లో విధులు నిర్వహిస్తున్న డే వాచ్ మెన్, నైట్ వాచ్ మెన్, కుక్, కామటి అవుట్ సోర్సింగ్ వర్కర్స్ కు పెండింగ్ లో ఉన్న ఆరు నెలల వేతనాలు తక్షణం చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) జిల్లా ప్రధాన కార్యదర్శి డి బ్రహ్మానందం డిమాండ్ ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మెమొరాండం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గత 6 నెలలుగా ఫ్రీ మెట్రిక్ హాస్టల్లలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్స్ వేతనాలను ఆరు నెలలుగా చెల్లించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వాలు మారిన ఔట్ సోర్సింగ్ వర్కర్స్ జీవితాలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వర్కర్స్ జీతాల కోసం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ఎప్పుడు విడుదల చేస్తుందో, బడ్జెట్ వస్తే బిల్లులు ఎప్పటి వరకు పెడతారో, బిల్లులు పెడితే ట్రెజరీ లోనే టి.డి.ఎస్. కట్టలేదని బిల్లు పెండింగ్ లో పెడుతున్నారని అన్నారు. ట్రెజరీ నుండి ప్రభుత్వ ఆమోదానికి వెళ్తే అక్కడ తీవ్రమైన జాప్యం జరిగి ఏ రోజు కాంట్రాక్ట్ అకౌంట్లో పడతాయో తెలియదని, కాంట్రాక్టర్ అకౌంట్ నుంచి కార్మికుల అకౌంట్లో కి జీతాలు వెళ్లాలంటే నెలలు గడుస్తున్నాయని అన్నారు. కనుక ఈ విధానాన్ని రద్దుచేసి నేరుగా ప్రతినెల 5.వ తేదీ లోపు రాష్ట్రవ్యాప్తంగా ఫ్రీ మెట్రిక్ హాస్టల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్ వర్కర్స్ కు వేతనాలు చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు) పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పిడిఎస్యు) డి శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి డి అరుణ, జిల్లా నాయకులు వెంకటేష్, సంతోష్, విజయ్, రాజన్న సునీత, లత,

# హాస్టల్స్ మరమ్మతు పనులు పూర్తి చేయాలి..

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:**జిల్లాలో ఉన్న ఎస్‌సి, బిసి సంక్షేమ వసతి గృహాల వద్ద ప్రతిపాదించిన మరమ్మత్తు పనులు 2 నెలలలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 13 బిసి,15 ఎస్‌సి సంక్షేమ వసతి గృహాల్లో అవసరమైన మరమ్మత్తు పనులు, మౌలిక వసతుల కల్పన ప్రతిపాదనలు పరిశీలించి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని వెంటనే పనులు చేపట్టి రెండు నెలల వ్యవధిలో పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.జిల్లాలోని ప్ర భుత్వ పాఠశాలల్లో పెండింగ్ ఉన్న కాంపౌండ్ వాల్, ఇతర చిన్న చిన్న పనుల ప్రతిపాదనల పై చర్చించిన కలెక్టర్ నిధులు మంజూరు చేస్తామని, పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అధికారులకు తెలిపారు. గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఇఇపంచాయతీ రాజ్ గిరీష్ బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, జడ్పి సిఇఒ , సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి చేరేలా సంతకాల సేకరణ

తుమ్మల రాజారెడ్డి



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్:**సింగరేణి కార్మికులు ఎన్నో రోజులుగా ఎదుర్కొంటున్న సమస్యలకు స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కోల్ బెల్ట్ ఎంఎల్ఏలు, ముఖ్యమంత్రి అట్టి అంశాల పైన ఎలాంటి కార్యాచరణ చేయడం లేదని, కార్మికుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి చేరేలా సంతకాల సేకరణలో కార్మికులందరూ పాల్గొనాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఇందారం ఐకె1ఎ లో సిఐటియు ఆధ్వర్యంలో ఫిట్ సెక్రటరీ సిరికొండ శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ద్వార సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్నో రోజులుగా సొంతింటి కల, అలవెన్స్ లపై ఐటి మాఫీ, మారు పేరులు, సిబిఎస్‌సి సిలబస్ అంశాలపై సిఐటియు అవగాహన కల్పించిందని పేర్కొన్నారు. ఎన్నికలలో అన్ని యూనియన్లు ఈ అంశాలను మేనిఫెస్టోలో పెట్టారని ప్రస్తావించారు. ఈ అంశాల పైన కోల్ బెల్ట్ ఎంఎల్ఏలు, ముఖ్యమంత్రి సైతం స్పందించారే తప్ప, ఎలాంటి కార్యాచరణ కొనసాగించలేదని అన్నారు. వీటిని నెరవేర్చే విధంగా సంతకాల సేకరణ కార్యక్రమం చేస్తున్నామని, కార్మికులు అందరూ దీనిలో ప్రత్యక్షంగా పాలుపంచుకోవాలని పిలుపునిస్తూ.. వాల్ పోస్టర్ విడుదల చేశారు. ముఖ్యంగా రిటైర్డ్ అయినా, అయ్యే కార్మికులు క్వార్టర్లు ఖాళీ చేయకుండా ఎవరి క్వార్టరు వారికే వస్తుందని ఆశగా ఎదురు చూస్తూ, గ్రాట్యూటి తీసుకోకుండా ఉండడం మూలంగా నష్టపోతున్నారని అన్నారు. కొంతమంది కార్మికులు వచ్చిన డబ్బులతో ఇల్లు కూడా కట్టుకోలేకపోతున్నారని చివరి మూడు నెలలు ఆదాయపన్నుతో, సగం జీతాలు ఐటీ పేరుపై కోల్పోతున్నందున ఈ రెండు సమస్యలను సొంతింటి కలను నెరవేర్చడం ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే మారుపేర్ల సమస్యను సైతం పరిష్కరించి విజిలెన్స్ పేరుతో పెండింగ్ లో ఉన్న కేసులన్నింటికి ఉద్యోగాలు వచ్చేలా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులందరూ స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలుపాలని కోరారు. అప్పటికి సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ రాకపోతే అన్ని యూనియన్లను కలుపుకొని భవిష్యత్తు కార్యక్రమల రూపకల్పన చేసి ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ, కార్యదర్శి అంబాల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, ట్రెజరర్ కస్తూరి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు తోడే సుధాకర్, బొజ్జ నవీన్ ,వెంకట్ రెడ్డి, బోడకుంట శంకర్, వెంకటేశ్వర్లు, మొయినిద్దిన్, కీర్తి రాజు, కృష్ణ స్వామి,,శ్రీనివాస్ రెడ్డి, అమరేందర్ పాల్గొన్నారు.

# ఈ నెల 18న మినీ జాబ్ మేళా

జిల్లా ఉపాధి అధికారి ఎ.రవికృష్ణ

**ప్రజాపక్షం/నస్పూర్:**జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ఆవరణలో గల ఉపాధి కల్పన కార్యాలయంలో ఈ నెల 18న ఉదయం 10.30 గంలకు జిల్లాలోని నిరుద్యోగ యువత కొరకు మినీ జాబ్మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి ఎ.రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్స్‌కరీంనగర్ సంస్థ నందు మంచిర్యాల, గోదావరిఖని, కరీంనగర్, హైదరాబాద్ ప్రాంతాలలో పని చేయుటకు 40 ఫార్మాసిస్టు పోస్టులకు పి.సి.ఐ. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్తో కూడిన డి/బి ఫార్మసి, 50 కస్టమర్ సపోర్ట్ అసోసియేట్, 100 జూనియర్ అసిస్టెంట్, 30 ఆడిట్ అసిస్టెంట్ పోస్టులకు ఎస్ఎస్‌సి, ఇంటర్, ఏదేని డిగ్రీ అర్హత కలిగి, 1830 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు 9392310323, 9110368501లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బ్యాటరీ తయారీలో విద్యార్థుల ప్రతిభ..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**బ్యాటరీతో తై వాన్ చేతిపంపులు తయారీలో అత్యుత్తమ ప్రతిభను గుర్తించిన ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులను ఉన్నతాధికారులు ప్రశంశించారు.సోమవారం జిల్లా లెవల్ కాంపిటిషన్‌లో భాగంగా రాజన్నపేటకు చెందిన ముగ్గురుని వేములవాడలో వారిని అభినందించారు.ఎన్ శివ,సిఎచ్ శ్రావణి,జి సంజన తైవాన్ బ్యాటరీలతో తయారు చేసిన చేతిపంపులను ప్రదర్శించారు,ఒక్కో విద్యార్థికి నగదు పారితోషికం పదిహేను వందల రూపాయలు ఖర్చులకు తాజమాజీ సర్పంచ్ ముక్క శంకర్ అందించారు.వారిప్రతిభనుగు ర్తించి స్టేట్‌లెవల్‌కాంపిటీషన్‌కుఎన్నికయ్యారు .రాజన్నపేట పాఠశాలో శాలువాల తో వారిని సత్కరించారు.స్కూల్ ప్రధానోపాధ్యయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నా రు.

# జవాబు పత్రాల తరలింపు వరకు పోలీసు బందోబస్తు కొనసాగింపు

రామగుండం సిపిఎం శ్రీనివాస్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్న గ్రూప్II పరీక్షలు కమీషనరేట్ పరిధిలో మెదటి రోజు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు లేకుండా జరిగాయని, రెండవ రోజుకూడా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని రామండం సిపి ఎం శ్రీనివాస తెలిపారు. రెండవ రోజు పెద్దపల్లి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి సెంటర్ వద్ద అభ్యర్థులను ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్ లను లోపలికి తీసుకుపోకుండా క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉందని, కమీషనరేట్ పరిధిలో 411 మంది పోలీస్ సిబ్బంది మరియు ఇన్స్పెక్టర్, పై ర్యాంక్ అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో పరీక్ష కేంద్రాలను సందర్శించి పటిష్టమైన బందోబస్త్ పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, ఇతర పోలీస్ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, రూట్స్ లలో, పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపుకు అర్మడ్ సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్., పెద్దపల్లిఏసిపి జి. కృష్ణ, ట్రాఫిక్స్ఎసిపినర్సింహులు, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లక్ష్మ ణ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్‌కు సన్మానం

**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి మండలంలోని దేశాయపేట గ్రామానికి చెందిన గజ్జల రాజేశ్వరి సాయిలు కుమారుడు గజ్జల శ్రావణ్ సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా సోమవారం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నాయకులు శ్రావణ్‌ను ఘనంగా సన్మానించారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మ ణ్ మాట్లాడుతూ సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్‌గా ఎన్నికైన గజ్జల శ్రావణ్‌ను యువకులందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ యువజన జిల్లా అధ్యక్షుడు దీకొండ కుమారస్వామి, జగిత్యాల ఎంఆర్‌పిఎస్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దీకొండ అజయ్ పాల్గొన్నారు.

# అంబులెన్స్‌షెడ్ ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు వినతి పత్రం..



**ప్రజాపక్షం/బైంసా :**కుబీర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం కుబీర్ మండలానికి 108 అంబులెన్స్ను సాంక్షన్ చేయటం జరిగింది.కావున తొందర్లోనే అంబులెన్స్ ప్రారంభించేటట్టు చేయాలని అలాగే అంబులెన్స్ షెడ్ ఏర్పాటు చేయాలని మండలం లోని కుబీర్ మండల వాసులు తాసిల్దార్ ను కోరారు.ఈ మేరకు వారు సోమవారం కుబీర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.వారు సానుకూలంగా స్పందించి వెంటనే అంబులెన్స్ షెడ్ ఏర్పాటు చేయిస్తానని వారు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు జుమడ నగేష్,వికాస్ పాల్గొన్నారు.

# రహదారిలో భూములు కోల్పోయిన రైతులు సాగు చేయవద్దు

**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో రైతులకు సంబంధించిన భూముల్లో జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ముత్తారం మండలంలోని ముత్తారం, ఓడేడ్, కేశనపల్లి, అడవిశ్రీరాంపూర్, పోతారం, సర్వారం, మైదంబండ,లక్కారం, శుక్రవారంపేట గ్రామాలలో జాతీయ రహదారి నిర్మాణం కోసం భూ సేకరణ చేపట్టడం జరిగిందని అలాంటి భూముల్లో భూసేకరణకు పరిహారం విషయంలో జిల్లా కలెక్టర్,పెద్దపల్లి వద్ద ఆర్బీటేషన్ నిర్ణయించగా, ఆర్బిటేషన్ పరిహారం చెల్లింపు పక్రియ ప్రారంభమైంది. అయితే 9 గ్రామాల్లో రహదారి నిర్మాణానికి ఎంపిక చేసిన భూములలో రైతులు ఎలాంటి సాగు చేయవద్దని గతంలో మండల వ్యవసాయ అధికారి అనుష, తహసీల్దార్ సుమన్ తెలిపారు.ఈ భూసేకరణలో భాగంగా నేషనల్ అథారిటీ అధికారులు సంబందిత 9 గ్రామాలలో రైతులు సహకరించాలని మంత్రిని ఆర్‌డిఒసురేష్,తహసీల్దార్‌సుమన్, మండల వ్యవసాయఅధికారిఅనూష కోరా రు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని బిఆర్ఎస్ నాయకుల వినతి



**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లెకు వెళ్లేదారిలో నూతలగుంట వద్ద గతంలో నిర్మించిన స్మశాన వాటిక నిరుపయోగంగా మారిందని దీనిని వినియోగంలోకి తీసుక వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఎంపిఒ భాస్కర్ కు మండల బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. అక్కడ పందుల నివాస కేంద్రంగా తయారై తీవ్ర దుర్గంధాన్ని వెదజల్లుతుందని పేర్కొన్నారు. ఆ స్మశాన వాటిక అసంపూర్తితో ఉన్న కారణం చేత ప్రజలకు ఉపయోగంలోకి రాకపోవడం వలన అది చెత్తాచెదారంతో మారిందని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో జంతు కళాభారాలను వేయడం వలన ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, వెంటనే తగు చర్యలను చేపట్టి అక్కడ చెత్తను తొలిగించి పరిశుభ్రత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ధోబిఘాట్ నిర్మాణం జరిగిన ఉపయోగలోకి లేకపోవడం వలన నిరుపయోగంగా తయారైందని దానిని కూడా ఉపయోగంలోకి తీసుకొచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. నూతలకుంట మంచినీటి సరస్సుగా నైనా కావాల్సిన ఏర్పాట్లను దాని నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ చొరవ చూపెట్టాల్సిందిగా, వైకుంఠ ధామం పూర్తిస్థాయిలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల రూపకల్పన వెంటనే చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, ఎఎంసిమాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు, బిఆర్ఎస్ నాయకులు తోట రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# రుణమాఫీ అందలేదని రైతుల ఆవేదనలు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం :**లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామానికి చెందిన నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి 100 మంది రైతులు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలో భాగంగా రైతు రుణమాఫీ అందలేదని జిల్లా జాయింట్ కలెక్టర్ కిషోర్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన రైతులు అలాగే ప్రభుత్వం కల్పిస్తున్న హామీల మేరకు కొందరికి రుణమాఫీ కావడంతో మరికొందరు రైతులకు రుణమాఫీ కాకపోవడంతో దాదాపు 100 మంది రైతులు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లడం జరిగిందని ప్రభుత్వం స్పందించి రైతుల ఆవేదనలకు స్పందించి రుణమాఫీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గంగయ్య సందీప్,నాయకులు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడిగా నవీన్ మహారాజ్..



**ప్రజాపక్షం/తలమడుగు :**పార్టీ కష్టసుఖాల్లో తోడుగా ఉన్న ప్రతి కార్యకర్తని ధర్మ సమాజ పార్టీ తోడైయుండి అన్ని వి ధాల ఆదుకుంటుందని జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేస్ మహారాజ్ అన్నారు.తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలో జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో తలమడుగు మండల ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడిగా నవీన్ మహారాజ్ ను ఎన్నుకోవడం జరిగింది.మండల కార్యవర్గాన్ని ఉపరపు శ్రీనివాస్,అగ్గిమల్ల రాములు,ప్రధాన కార్యదర్శి కీపర్ గంగన్న,కార్యదర్శి మైలారపు వినయ్ కుమార్,ఏ.విను కుమార్,కార్యవర్గ సభ్యులు ఎస్.అశోక్,జువ్వక చందు రవి అశోక్ గంగన్న,కార్తీక్‌లనుఎన్నుకోవడం జరిగింది.పార్టీ సి ద్ధాంతాలకు కటుబడి ఉండి ప్రజల సమస్యల పై ప్రతి ఒ క్కరం గల మెత్తుతామనిప్రజల సమస్యని మా సమస్యగా భావించి సమాజఅభివృద్ధి కోసంమావంతు కృషి చేస్తామ ని మండల అధ్యక్షుడు అగ్గిమల్ల నవీన్ మహారాజ్ పేర్కొన్నా రు.

# మిషన్ భగీరథ నీటి సప్లై మళ్లీ బంద్

## 700గ్రామాలకు నీళ్లు బంద్.. ఇబ్బందుల్లో ప్రజలు

ప్రజాపక్షం/ఎడపల్లి:నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని 17గ్రామ పంచాయతీలకు గత నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్ అయ్యింది. గ్రామ పంచాయతీ ట్యాంకర్లు ఉన్నా సరిపడా నీరు సరఫరా చేయడం లేదు. దీంతో స్థానికులు గత్యంతరం లేక పాత మినీ వాటర్ ట్యాంకులు, వ్యవసాయ బోర్ల నుంచి నీటిని తెచ్చుకొంటున్నారు. నాలుగు రోజులుగా నల్లా నీళ్లు రాకున్నా పట్టించుకునే వారు లేరని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా సింగూరు నీటి వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ జాయింట్ తెగిపోయి లీకేజీ అవుతుందని, అలాగే చిన్న చిన్న మరమ్మతులు జరుగుతుండటంతో భగీరథ నీటి సరఫరా ఆగిపోయిందని భగీరథ గ్రిడ్ అధికారులు తెలిపారు. సింగూరులో మరమ్మతులు మరో రెండు రోజులు సమయం పడుతుందని, అప్పటి వరకు 700గ్రామాలకు నీటి సరఫరా ఉండదని వారు పేర్కొంటున్నారు. గతంలో సైతం సింగూరు వద్ద పైప్‌లైన్ లీకేజ్ వల్ల భగీరథ నీటి సరఫరా బంద్‌తో పది రోజులు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇలా ఎక్కడో ఒక దగ్గర పైప్‌లైన్ లీకేజీ వల్ల గ్రామాలకు నీటి సరఫరా బంద్ అవుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# గల్ఫ్ కార్మికునికి ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/జన్నారం :మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు రేసవేణి నాగన్న కాలేయ జాండీస్ వ్యాధితో బాధపడుతూ కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. గల్ఫ్ కార్మిక సంక్షేమ సంఘం గ్రామ కమిటీ సభ్యుడైన నాగన్న ఆరోగ్య, ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉండటంతో ఆయనకు అండగా ఉండాలని కమిటీ సభ్యుల సహకారంతో వారికి 27,100 రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాంపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

ప్రజాపక్షం/ కాసిపేట :రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సిఐ రాజకుమార్, ఎస్ఐ, ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలిసి మంగళవారం మంచిర్యాల జిల్లా కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న ధర్మారం శివారు అడవి ప్రాంతంలో పేకాట స్థావరం పై దాడి చేసి పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి ఐదు సెల్ ఫోన్లు, రూ. 13,220 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం నిందితులైన రాజు, సతీష్, శంకర్, శ్రీనివాస్‌లను కాసిపేట పోలీసులకు అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సిఐ రాజ్ కుమార్ తెలిపారు.

# కెనాల్ బీటీ రోడ్డుకు రూ.1.20 కోట్ల నిధులు మంజూరు

## కాంగ్రెస్ నేతల హర్షం



ప్రజాపక్షం/చొప్పదండి :మండల పరిధిలోని కాట్నపల్లి నుంచి రామడుగు మండలం మోతె బ్రిడ్జి వరకు గల ఎస్సారెస్పీ కెనాల్‌పై బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచనల మేరకు కరీంనగర్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి రూ.1.20 కోట్ల రూపాయల నిధులు కేటాయించిన నేపథ్యంలో చొప్పదండి కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం వల్ల ఎనిమిది గ్రామాల ప్రజలకు కరీంనగర్ వెళ్లడానికి సులభతరం అవడంతో పాటు నిత్యం పని మీద వెళ్లే వారికి , విద్యార్థులకు చాలా సౌకర్యంగా ఉంటుందన్నారు. ఎన్నో ఏళ్లుగా రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ తీర్చడానికి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరమాండ్ల గంగయ్య, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ముద్దం తిరుపతి గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మునిగాల చందు, వొళ్లాల క్రిష్ణహరి, తోడేటి డేవిడ్, మావురపు రాములు, గుంటి స్వరూప, కోల పురి శ్రీకాంత్, తోడేటి విద్యాసాగర్, కనుమల్ల రాజశేఖర్, నూనె శేఖర్, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మార్కెట్ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


# నామినేషన్ వేసేందుకు తరలిన ఆర్యవైశ్య సభ్యులు



ప్రజాపక్షం/ఎడపల్లి:ఆర్యవైశ్య మహాసభ జిల్లా నూతన కార్యవర్గ ఏర్పాటుకు నిర్వహించే ఎన్నికల్లో భాగంగా జిల్లా అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు ఎడపల్లి మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు భారీగా తరలి వెళ్లారు. ఈ మేరకు సోమవారం జిల్లా అధ్యక్షునిగా నామినేషన్ వేసేందుకు వెళ్తున్న మండల మాజీ అధ్యక్షుడు బచ్చు అంజయ్య గుప్తకు మద్దతుగా మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఎడపల్లి మండల కేంద్రం నుంచి ర్యాలీగా తరలివెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ వేసిన అభ్యర్థి బచ్చు అంజయ్య గుప్త మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్ష పదవికి పోటీకి తమ సంఘ సభ్యులందరూ ప్రతిపాదించడంతో తాను ముందుకు రావడం జరిగిందని, జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైతే పేద ఆర్యవైశ్య సభ్యులకు చేయూత ఇస్తానన్నారు. అంతేగాకుండా తన పదవికాలంలో గతంలో లేని విధంగా మార్పులు తీసుకవచ్చి ప్రతీ మండలానికి సముచితస్థానం ఇస్తానన్నారు. జిల్లాలోని ఆర్యవైశ్యులు తనకు మద్దతు పలికి భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ గుప్త, మాజీ అధ్యక్షుడు నీల భాస్కర్ గుప్త, లింగేష్ గుప్త, బాలేష్ గుప్త, శంకర్ గుప్త, సంతోష్ గుప్త, శ్రీనివాస్ గుప్త, కాశీనాథ్ గుప్త, నాగేశ్ గుప్తతో పాటు సంఘ సభ్యులు ఉన్నారు.

# సూపర్‌బ్రెయిన్ యోగా అనేది గుంజీళ్ల మెరుగైన విధానం

## -సూపర్‌బ్రెయిన్ యోగా అంశంపై కార్యశాల నిర్వహణ



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :సూపర్ బ్రెయిన్ యోగా అనేది గుంజీళ్ల మెరుగైన విధానమని అందె జీవన్ రావు అన్నారు. సోమవారం మండలంలోని సుద్దులం జడ్పీహెచ్ఎస్‌లో రాష్ట్ర అవార్డు గ్రహీత, ఇటీవల గుంజీళ్ల మాస్టర్‌గా ప్రసిద్ధి గాంచిన అందె జీవన్‌రావు 'సూపర్ బ్రెయిన్ యోగా' అంశంపై కార్యశాల నిర్వహించారు. సూపర్ బ్రెయిన్ యోగా అనేది గుంజీళ్ల మెరుగైన విధానమని, ఈ యోగాతో మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపకశక్తి మెరుగు పడుతుందని తాజా పరిశోధనలు తెలియజేస్తున్నాయన్నారు. ఆ పరిశోధనా వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. ఫిలిప్పైన్స్‌కు చెందిన ఆధునిక ప్రాణిక్ హీలింగ్ వ్యవస్థాపకులు చౌ కాక్ సుయ్ గుంజీళ్లపై అధ్యయనం చేసినాడని, సూపర్ బ్రెయిన్ యోగాతో మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపకశక్తి పెరుగుతుందని తేలిందన్నారు. క్రమపద్ధతిలో సూపర్‌బ్రెయిన్ యోగా చేయటంతో విద్యార్థుల్లో జ్ఞానం, ఏకాగ్రత గుర్తుంచుకోవడం, అభ్యసనం, సమస్య పరిష్కారం, మెరుగైన శ్రద్ధ, సృజనాత్మకత, ఆసక్తి, మానసిక శక్తి మానసిక సమతుల్యత, రోగనిరోధక శక్తి మొదలైనవి పెంపొంది ఆందోళన నుండి ఉపశమనం కలుగుతుందన్నారు. ఈ అంశంపై తాను రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. పాఠశాలలో సూపర్ బ్రెయిన్ యోగను ప్రతిరోజు ప్రార్థనా సమయంలో విద్యార్థులచే చేయించటంతో విద్యార్థి లోకం సమగ్రాభివృద్ధికి దోహదపడవచ్చన్నారు. తర్వాత కార్యశాలలో భాగంగా విద్యార్థులచే 14 రౌండ్లు సూపర్ బ్రెయిన్ యోగా చేయించారు. తాను రాష్ట్ర, అంతర్జాతీయ సదస్సులలో సూపర్‌బ్రెయిన్ యోగ అంశంపై సమర్పించిన పరిశోధనా పత్రాల ప్రతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగారాంకు అందజేశారు. విద్యార్థులు అడిగిన సందేహాలను అందె జీవన్‌రావు తగిన సమాధానాలతో నివృత్తి చేశారు. అందె జీవన్‌రావును పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజేశ్వర్, ప్రదీప్, తిరుపతిరావు, సాయన్న, భారతి, నీలాబాయి, వ్యాయమ ఉపాధ్యాయులురమేష్ పాల్గొన్నారు.

# లింగాల కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ



ప్రజా పక్షం /వేములవాడ టౌన్: వేములవాడ పట్టణానికి చెందిన రుద్రంగి వాస్తవ్యులు న్యాయవాదులు లింగాల వెంకటేశ్వరరావు, నారాయణ రావు, ప్రసాద్ రావు ల తల్లి భారతి దేవి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. సోమవారం పెద్ద కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను సోమవారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, నాయకులు రాఘవరెడ్డి, మహేష్ రెడ్డి, కృపాల్, డాక్టర్ శ్రీనివాస్, గణేష్, గెంటె ప్రశాంత్ ఉన్నారు.

# ఇద్దరు ఆకతాయిలకు రెండు రోజుల జైలు శిక్ష

ప్రజాపక్షం/బోధన్ :బోధన్ పట్టణంలో ఇద్దరూ ఆకతాయి వ్యక్తులకు బోధన్ కోర్ట్ సెకండ్ క్లాస్ జడ్జ్ రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు పట్టణ సీఐ వెంకట్ నారాయణ తెలిపారు. బస్టాండ్ ప్రాంతంలో ఆకతాయిగా తిరుగుతూ పలువురిని ఇబ్బందులకు గురి చేసిన వారిని కోర్టుకు తరలించినట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఇరువురికీ కమ్యూనిటీ సర్వీస్ పనిష్మెంట్ ఇచ్చారని అన్నారు. ఎవరైనా వ్యక్తులు బహిరంగ ప్రదేశాలలో అల్లర్లకు పాల్పడిన మద్యం తాగిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని పట్టణ సీఐ వెంకట్ నారాయణ హెచ్చరించారు.

# పింఛన్లు మంజూరు చేయాలని రాస్తారోకో

ప్రజాపక్షం/కోటగిరి:అర్హులందరికీ కొత్త ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో పలువురు రాస్తారోకో నిర్వహించారు. ప్రధాన రహదారిపై నిల్చొని వాహనాల రాకపోకలను ఆపివేయడంతో ప్రయాణీకులు కొంత ఇబ్బందులు పడుతున్నారు. అంతకుముందు వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలలో భాగంగా వెంటనే పింఛన్లు మంజూరు చేయాలన్నారు. కొత్తగా పింఛన్లకు దరఖాస్తులు చేసుకొని ఏడాది కాలంగా ఎదురుచూస్తున్నామని చెప్పారు. తమకు పింఛన్లను అందించాలని వారు కోరారు. రాస్తారోకో చేసిన వారిలో హన్మండ్లు, శంకర్, రమేష్ ఉన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన సునీల్ రెడ్డి

ప్రజాపక్షం/మోర్తాడ్:నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ రెడ్డి సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. బాల్కొండ నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ఆయన సీఎం దృష్టికి తీసుకెళ్లారు. బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని కోరామన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో పశువుల పాక దగ్ధం

ప్రజాపక్షం/బోథ్:బోథ్ మండలం పిప్పల్‌ధరి గ్రామానికి చెందిన బండారి కమలాకర్ కు చెందిన పశువుల పాక ఆదివారం రాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. దీంతో రైతుకు రెండు లక్షల రూపాయల మేరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. నిలువ ఉంచిన నాలుగు క్వింటాళ్ల పత్తితో పాటు నాలుగు స్పింకర్ సెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి.దీంతో నష్టపోయిన పోయిన రైతు కమలాకర్ ను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఎస్ఐకి కాంగ్రెస్ నాయకుల ఘన సన్మానం

ప్రజాపక్షం/మల్లాపూర్: మల్లాపూర్ ఎస్సైగా ఆదివారం బాధ్యతలు చేపట్టిన కోసన రాజును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. శాంతిభద్రతలను కాపాడడంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎస్సై కి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, మాజీ ఎంపిపి రాజన్న, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కటారి

ప్రజాపక్షం/ గొల్లపల్లి : జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొని అగ్గి మల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి శేష వస్త్రాన్ని స్వీకరించిన మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీపీ, మాజీ సింగిల్ విండో చైర్మన్, మాజీ గ్రంథాలయ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కటారి చంద్రశేఖర్ రావు. వారి వెంట నాయకులు కిష్టంపేట రమేష్ రెడ్డి, నవీన్, గ్రామ శాఖ అధ్యక్షులు సట్ల ఎల్లయ్య, సంద వేణి మల్లేష్, నరేష్, లక్ష్మణ్, తోకల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 24న దిశ సమావేశం

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** డిసెంబర్ 24న ఉదయం 11గంటలకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో ఆడిటోరియం హాల్‌లో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం నిర్వహిస్తున్నామని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి.శేషాద్రి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ చైర్మన్‌గా జిల్లా అభివృద్ధి సమన్వయ మానిటరింగ్ కమిటీ సమావేశం డిసెంబర్ 24న జరుగుతుందని, ఇందులో రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రివర్యులు, శాసన సభ్యులు, ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు పాల్గొంటారని, ఇట్టి సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేయుచున్నపథకాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, దానికి సంబంధించిన సమాచారంతో సంబందిత అధికారులు విధిగా ఈ సమావేశానికి హాజరు కావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పేర్కొన్నారు.

## ప్రమాదపు అంచున గోతులు..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండలంలోని పదిర,ఎల్లారెడ్డిపేట శివారు ప్రాంతాలలో ప్రధాన రహదారి సిరిసిల్లాకు వెళ్ళే దారిలో గుంతలు కాస్త గోతులుగా మారాయి.ద్విచక్ర వాహనాలు,పెద్ద వాహనాలు అదమరచి కొద్ది వేగం పెంచినా ద్విచక్రవాహనాలకు ప్రమాదాలు పొంచి ఉన్నాయి,వార్త కథనాలు పలుమార్లు పత్రికలో వేయించినా అధికారులు ఎందుకంత నిర్లక్ష్యంతో ఉంటున్నారోనని అర్థం కావడం లేదని మండల ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పెద్ద ప్రమాదాలు జరిగితే కాని పట్టించుకుంటారా అని ఆర్అండ్‌బి అధికారుల తీరుపై అసంతృప్తి తో ఉన్నారు.కల్వర్టు వద్ద పెద్దగా ఉన్న గుంతను మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.పదిర బ్రిడ్జి దారి దారుణంగా తయారైందని కొత్తగా వచ్చే ప్రయాణికులకు గుంతలు ఉన్నట్లు ఏర్పడక పోవడంతో ఆకస్మిక ప్రమాదాలు జరుగుతున్నయని ఆవేదన చెందుతున్నారు.చిరుజల్లులు కురిసిన తప్పని ప్రమాదాలుగా మారాయి.ఇకనైన త్వరితగతిన పనులు ప్రారంభించాలని ఆర్అండ్‌బీ అధికారులు,( పజా ప్రతినిధులు కల్పించుకుని వారి దృష్టికి తీసుకెళ్ళాలని మండలవాసులు చెబుతున్నారు.

## కష్టజీవుల రాజ్యం కోసం పోరాడిన పోరాటయోధుడు

రైతాంగ ఉద్యమనాయకుడు

ఉ కా॥ పిట్ల ఎల్లన్న

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**రైతాంగ ఉద్యమనాయకుడు కష్టజీవుల రాజ్యంకై పోరాడిన పోరాట యోధుడు కా॥ పిట్ల ఎల్లన్నఅని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. సోమవారం కా॥ ఎల్లన్న 33వ స్మారక సభను స్వగ్రామంలో గడ్కోల్‌లో నిర్వహించగా సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య పాల్గొని మాట్లాడారు. పేదింట్లో పుట్టి కష్టం విలువ తెలిసిన వాడు అందుకే కష్టజీవు రాజ్య కోసం ఎర్రజెండా చేతపట్టి రైతు కూలీలను ఏకం చేసి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. 77 ఏళ్ల స్వాతంతర్య భారతంలో పాలకులు మారిన ప్రజల బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందన్నారు. రైతు వ్యతిరేక 3 నల్ల చట్లాను కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి పోడు భూములకు పట్టాలను ఇవ్వాలని, రుణ మాఫీ మిగిలిన వారందరికి యుద్ధప్రాతిపదికన జమ చేయాలని విజ్ఞప్తి చేశారు. సమాజ మార్పు కోసం పోరాటమే ఎల్లన్నకు నిజమైన నివాళులర్పారు. కార్యక్రమంలో నాయకులు బాలయ్య, సూర్యశివాజీ, అబ్దుల్, కారల్ మార్క్స్, పద్మ, సంజీవ్, భూమేష్, గులాం హుస్సేన్, ఎల్లయ్య, సాయికుమార్, గంగాధర్, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

## రామగిరి గడ్డపైనే త్వరలో తెలంగాణ వీరవనిత విగ్రహం

ఎమ్మెల్సీ కవితక్క చేతుల మీదుగా శంకుస్థాపనకు ఏర్పాట్లు

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**ప్రజాపక్షం/రామగిరి :** నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షతో సాధించుకున్న తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ సర్కార్ దెబ్బతీస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టమధూకర్ అన్నారు. సోమవారం రామగిరి మండలం సెంటనరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మలిదశ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన గడ్డ రామగిరి గడ్డ అని, ఇక్కడి తెలంగాణ చౌక్ నుంచే సింగరేణి కార్మికులు ఉద్యమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఎప్పుడు జేఏసీ పిలుపునిచ్చినా రామగిరి గడ్డ మీదనుంచే ఈ ప్రాంతానికి తెలంగాణ వాదాన్ని వినిపించారని ఆయన అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనపై దృష్టి పెట్టకుండా పేర్లు,రూపాలను మార్చడంపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నాడని ఆయన విమర్శించారు. ఈనాడు తెలంగాణ వీరవనిత తెలంగాణ తల్లి రూపు మార్చి తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో రూపుదిద్దుతున్న తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం విడ్డూరంగా ఉందని, ఎవరైనా గొప్పగా తయారు చేయాలనే ఆలోచన చేస్తారే కానీ పాత పద్దతి అంటూ తల్లిని కూడా అలాగే చూపించడం సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్కార్‌కే సాధ్యమైందన్నారు. ఒకప్పుడు మంథని ప్రాంతంలో జై తెలంగాణ అనేందుకు భయపడే వాళ్లని, అలాంటి ప్రాంతంలోనే ఆనాడు ఉద్యమ సమయంలో రూపుదిద్దుకున్న తెలంగాణ వీరవనిత, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం జరుగుతుందని, ఎమ్మెల్సీ కవితక్క చేతుల మీదుగా విగ్రహ ఏర్పాటుకు శంఖుస్థాపన కార్యక్రమానికి తెలంగాణవాదులు, సింగరేణి కార్మికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శెక్కేషి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మేదర్ బోయిన కుమార్ యాదవ్, గాజుల ప్రసాద్, రోడ్డ శ్రీనివాస్, దేవ శ్రీనివాస్, కాపర బోయిన భాస్కర్,దామెర శ్రీనివాస్, అసం తిరుపతి, దాసరి మల్లేష్, ధర్మల సంపత్, మేరగోని కుమారస్వామి, నిమ్మల చంటి, వేగోలపు మల్లయ్య గౌడ్, రాచకొండ లచ్చయ్య,మాగ్బుల్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమాభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్



**ప్రజాపక్షం/జైనూర్ :**రాష్ట్ర ప్రజల సంక్షేమాభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ అన్నారు. సోమవారం జైనూర్, సిర్పూర్‌యు, లింగాపూర్ మండలాలో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ సుగుణ, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాత్, మండల అధ్యక్షుడు షేక్ ముఖీద్ , లింగాపూర్ అధ్యక్షుడు జాధవ్ లోకెందర్ లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా జైనూర్ మండల లోని డబోలి గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖ నుంచి మంజూరైన అంగన్‌వాడి భవనానికి శంకు స్థాపన చేశారు. అనంతరం సిర్పూర్‌యు మండలంలోని పిట్టగూడా గ్రామంలో అంగన్‌వాడి భవనానికి శంకుస్థాపన చేశారు. లింగాపూర్ మండల కేంద్రంలోని అంగన్‌వాడి భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మర్లవాయి మాజీ సర్పంచ్ కనక ప్రతిభ, ఆసిఫాబాద్ పట్టణ అధ్యక్షుడు రఫీక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, లింగు, షేకు, అహేమద్ ఖాన్, సయ్యద్ వసీం ,రాంశావ్, మెస్రం జంగు, జైనూర్ , సిర్పూర్‌యు, లింగాపూర్ మండలాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

## రాజన్న కోడెలు కబేళాలకు తరలింపు బాధాకరం

- భక్తుల, ప్రజల మనోభావాలు దెబ్బతీశారు..

- బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ

**ప్రజా పక్షం /వేములవాడ :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కోడెలను కబేళాలకు తరలించడం చాలా బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మి నరసింహరావు మండిపడ్డారు. వేములవాడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చల్మెడ మాట్లాడుతూ రాజన్న కోడెలు కబేళాలకు తరలించడం ద్వారా భక్తులు, ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారన్నారు. ప్రసిద్ధ ఆలయంలో ఇంత జరుగుతున్నా ఇప్పటివరకు స్థానిక ఎమ్మెల్యే స్పందించక పోవడం విస్మయం కలిగిస్తుందన్నారు. మహా శివునికి అత్యంత ప్రీతికరమైన వాహనం నంది వాహనం, భక్తుల కోరికలు తీర్చుకునే ప్రక్రియలో కోడెను కట్టడం ఆనవాయితీగా వస్తుందని, ఈ సంస్కృతి దేశంలో ఎక్కడ లేదన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే కాంగ్రెస్ నాయకులు ఈ విషయంపై స్పందించాలన్నారు. రాజన్న ఆలయానికి ఏటా రూ. 119 కోట్లు, వస్తే 22 కోట్లు కోడేలతోనే వస్తున్నాయని, ఆదాయంలో కేవలం రూ. 2కోట్లు మాత్రమే పోషణకు కోడెలకు కెటాయిస్తున్నారని ఆరోపించారు. కోడెల పోషణను విస్మరించి రైతులకు ఇస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. మే నెలలో కలెక్టర్ నేతృత్వంలో కమిటీ వేసి ఈవో కన్వీనర్‌గా జూన్‌లో కోడెలను పంపిణీ చేశారని, ఒక్కో రైతుకు రెండు కోడెలను పంపిణీ చేసేలా నియమ నిబంధనలు పెట్టారని, ఈ నిబంధనలు బాగున్నా ఆచరణలో ఎందుకు పెట్టడం లేదన్నారు. గీసుకొండ పోలీస్ స్టేషన్‌లో 33మంది రైతుల పేరుతో 66 కోడెలను ముగ్గురికి కేటాయించారని, విశ్వహిందూ పరిషత్ నాయకుల ఫిర్యాదు మేరకు మాదాసి రాంబాబు సహా ముగ్గురిని అరెస్టు చేశారన్నారు. 28 కోడెలు కళేబరాలను అమ్మడం చాలా బాధాకరమన్నారు. 66 కోడెలను ఎస్ఆర్ఆర్ గోశాలకు కేటాయిస్తే అందులో 26 కోడెలను తిరిగి రాజన్న గొషలకు తీసుకువచ్చినా ఈ విషయాన్ని అధికారులు గోప్యంగా ఉంచారన్నారు. ఇంత జరిగినా వివిధ హోదాల్లో ఉన్న అధికారులు ఏం చేయలేదన్నారు. ఈ పరిణామం ఎన్నో అనుమానాలకు తావిస్తుందన్నారు. చిటికి మాటికి స్పందించే ఎంఎల్ఏ ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఖజానా కోసమే తప్ప కోడేలపై శ్రద్ధ లేదన్నారు. భక్తుల విశ్వాసంతో ముడిపడి వున్న అంశం నేపథ్యంలో ఇప్పటికైనా కోడెలని ప్రణాళిక బద్దంగా ఎలా పోషిస్తారో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. సిఎం సభలో భోజనాల ఖర్చులకు సైతం రాజన్న ఆలయ నిధులను వాడుకోవడం సిగ్గు చేటని, దీనిపై ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేశారు. డి పిఆర్ ప్రకారం ఆలయం అభివృద్ధి చెందుతుందని చెబుతున్నారని, ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై ప్రజలకు వివరించాలని కోరారు. ఎమ్మెల్యే మాటిమాటికీ ప్రతిపక్ష పార్టీలను విమర్శిస్తున్నారని, ఇలాంటి ముఖ్యమైన అంశంపై కూడా స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజుతోపాటు బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అయ్యప్ప గుడి నిర్మాణానికి విరాళం అందజేత

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ గుడి నూతన నిర్మాణానికి రామగిరి రవీందర్ జ్యోతి దంపతులు 21,116 వేల రూపాయల విరాళాన్ని అయ్యప్ప స్వాములకు అందించారు. ఈ సందర్భంగా రవీందర్ దంపతులు మాట్లాడుతూఅడవి శ్రీరాంపూర్ గ్రామంలో రామగిరి రవీందర్ నివాసంలో అయ్యప్ప పూజా కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో రామగిరి రవీందర్ జ్యోతి దంపతులు అయ్యప్ప స్వామి దేవాలయ నూతన గుడి నిర్మాణానికి తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ముత్తారం, అడవి శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి, తాడిచెర్ల గ్రామాల అయ్యప్ప మాలదార స్వాములు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయ్యాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానంద్

**ప్రజాపక్షం/తలమడుగు :**తలమడుగు మండలం సుంకిడి గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపిజిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పని చేసి పార్టీ గెలుపు కోసం కృషి చెయ్యాలని సుంకిడి గ్రామంలో బూత్ అధ్యక్షులను,బూత్ కమిటీలను వెయ్యాలని,స్థానిక ఎన్నికల్లో బూత్ అధ్యక్షులదే కిలక పాత్ర అని కేంద్రంలో బిజెపిప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిసూబిజెపిని గెలిపించాలని ప్రజలను కోరాలని అన్నారు.వీరి వెంట జిల్లా కోశాధికారి గణేష్ పటేల్,మండల అధ్యక్షుడు బోనగిరి స్వామి,బీజేవైఎం మండల అధ్యక్షుడు దతాజీ కిరణ్,గిరిజన మోర్చా మండల అధ్యక్షులు గోడం భుజాంగ్రవు,కోరండ్ల పురుషోత్తం బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మానం..

**ప్రజాపక్షం/ముధోల్ :**ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఎస్సై సంజీవ్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ముధోల్ పోలీస్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఎస్సై పోస్టును భర్తీ చేసిన ఎస్‌పిజానకి షర్మిలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ రావుల గంగారెడ్డి,యువజన అధ్యక్షుడు రావుల శ్రీనివాస్,ఆష్ట గ్రామ మాజీ సర్పంచ్ రమేష్,నాయకులు,ప్రేంనాథ్ రెడ్డి,అజిజ్,పల్లోళ్ల నాగేష్,శ్రావణ్,దుడ్డు ప్రసాద్ పాల్నొన్నారు.

## నూతన ఎస్ఐకి ఘన సన్మానం..

**ప్రజాపక్షం/ముధోల్:** సర్కిల్ కార్యాలయంలో ఇటీవలే ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సంజీవ్ కుమార్ ను సోమవారం బిజెపిమండల అధ్యక్షుడు కోరి పోతన్న,మండల కో ఆర్డీనేటర్ కాసారం శ్రీకాంత్ శాలువాతో ఘనంగా సన్మానించారు .ప్రజలకి ఎల్లవేళలా అందుబాటులో ఉండి శాంతి భద్రతల పరిరక్షించాలని కోరారు.తనను సన్మానించినందుకు బిజెపినాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ ప్రజాప్రతినిధులు,నాయకులు పోలీసులకు సలహాలు,సూచనలు ఇస్తూ తమకు సహకరించాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చింతకుంట ముత్తన్న పాల్గొన్నారు.

## అష్టాదశ మహా పడిపూజ...

**ప్రజాపక్షం/లోకేశ్వరం :**లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలో ఆదివారం రోజు 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నారికేల స్వాములు చిన్న దేవన్న గంగాధర్ స్వాములు అష్టాదశ మహా పడిపూజ వైభవోపేతంగా అయ్యప్ప భజనలు కీర్తనలతో మారు మ్రోగిన అయ్యప్ప స్వామి పూజ గ్రామస్తుల సమక్షంలో ఈ మహా పడిపూజ నిర్వహించారు.గురుస్వామి ఆధ్వర్యంలో,నారికేల స్వాములచే భక్తిశ్రద్ధలతో పూజ నిర్వహించారు .అలాగే పడిపూజలో భాగంగా మాల ధారణ వేసిన జిల్లా అయ్యప్ప స్వాములు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ,గ్రామస్తులు, యువకులు మహిళలు పాల్గొన్నారు.

# ఆలయ ప్రతిష్ఠాపన దినోత్సవ వేడుకలు..

ప్రజాపక్షం/బైంసా : బైంసా పట్టణంలోని కిసాన్ గల్లీలో సోమవారం రాజా రాజేశ్వర ఆలయ ప్రతిష్ఠాపన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా శివాలయంలో మహాభిషేకం,హారతి కార్యక్రమాలను చేపట్టారు.వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ బి.గంగాధర్ సర్పంచ్ కుంట రాజలింగు,ఉప సర్పంచ్ దీపొల్ల సాయినాథ్,ప్రధాన కార్యదర్శి అల్లకొండ సతీష్,కోశాధికారి రాజు,మాజీ సర్పంచ్ కొర్వచిన్నన్న,కాసోర్ల ప్రవీణ్,కానోళ్ల సందేశ్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే క్షయ వ్యాధి నిర్మూలన

ప్రజాపక్షం/పాలకుర్తి: పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లోని వడ్డెర కాలనీలో నిక్షయ్ శివిర్ శిబిరాన్ని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్నప్రసన్నకుమారి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంపై అవగాహన కల్పించారు. బసంత్‌నగర్, అప్పన్నపేటల్లో వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు 56 మందికి తెమడ, ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. శాంపిల్స్‌ను టిహబ్ డయాగ్నోసిస్ కేంద్రానికి పంపించనున్నట్లు తెలిపారు. గతంలో ఈ వ్యాధి బారినపడిన వారు, వారి కుటుంబసభ్యులు, పోషకాహారలోపం, మధుమేహం ఉన్నవారు హెచ్ఐవి సోకిన వారు, 60 ఏళ్లు వయస్సు పైబడిన వారందరూ క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమాధికారి డాక్టర్ కెవి.సుధాకర్‌రెడ్డి పర్యవేక్షించారు.

# మీ సేవ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో వినతి



ప్రజాపక్షం/ తాండూర్ :తాండూర్ మండలంలోని గ్రామపంచాయతీ లలో జనాభా ప్రాతిపదికన మీసేవ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపిడిఓ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది. గ్రామాల్లో మీసేవ కేంద్రాలు అందుబాటులో లేనందున మండల కేంద్రంలోని ఐబి ఏరియాకు ప్రజలు మీసేవ కేంద్రాలకు రావాల్సి వస్తుందని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజల సౌకర్యార్థం గ్రామాల్లో మీ సేవ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. మండలంలో ఇదివరకు మంజూరైన మీ సేవ కేంద్రాలకు బదులుగా మరికొన్ని మీసేవ కేంద్రాలు గ్రామాల్లో ఏర్పాటు చేయాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాపర్తి సుభాష్, దుర్గం రామకృష్ణ,షేక్ మోమిన్ అలీ, మల్లేష్, షేక్ హైమద్, వెంకటేష్, మనిక్ రావు, శ్రీనివాస్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# పని గంటలు పెంచుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి: ఎపిఎ జి.యం



ప్రజాపక్షం/రామగిరి : పని గంటలు పెంచుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా అడ్రియాల లాంగ్ వాల్ గని నందు సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, పని గంటలు పెంచుతూ భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి రూపొందించిన ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు.కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్‌కొలిపాక నాగేశ్వరరావు,ఎస్వోటుజియం బండి సత్యనారాయణ, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి, ఇంచార్జ్ మేనేజర్ యం.రమేష్, సీనియర్ పి.ఓ మతీన్ హుస్సేన్, అధికారులు ఎల్.రవిచంద్ర, విక్రమ్, పిట్ సెక్రెటరిలు గంగాధర్, కొమురయ్య, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నీరడి లక్ష్మణ్

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి తెలంగాణ రాష్ట్ర మాలమహానాడు రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షునిగా నీరడి లక్ష్మణ్‌ను నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు. భారత రాజ్యాంగంలో షెడ్యూల్ కులాలకు పొందుపర్చిన హక్కుల పరిరక్షణలో ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో గత కొన్ని సంవత్సరాలుగా క్రియాశీలక మాలమహానాడు కార్యకర్తగా వ్యవహరిస్తున్నందుకు నియమించారు. నీరడి లక్ష్మణ్ రెండు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగుతారు. ఈ సందర్భంగా నీరడి లక్ష్మణ్ మాట్లాడుతూ తనను ఈ పదవిలో నియమించినందుకు జాతీయ అధ్యక్షులు కార్యవర్గానికి కతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మాలమహానాడు ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో చురుకుగా పని చేస్తూ రాష్ట్రంలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తానన్నారు. జాతీయ కార్యవర్గ నిర్ణయం మేరకు క్రమశిక్షణతో పని చేస్తానని ఈ సందర్భంగా నీరడి లక్ష్మణ్ వెల్లడించారు.

# బిడి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాపక్షం / మాక్లూర్ :తెలంగాణ ప్రగతిశీల బిడివర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మాక్లూర్ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వరకు చేరుకొని అక్కడ ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బిడివర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మంది కార్మికులు బిడిలు చేస్తు జీవనం కొనసాగిస్తున్నారన్నారు. గతంలోనెలకు 26 రోజులు పని దొరికేదని ఇప్పుడు పరిస్థితులలో నెలకు 8 నుండి 12 రోజులు పని మాత్రమే దొరుకుతుందని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిడి ఇండస్ట్రీపై కక్షపూరితంగా వ్యవహరిస్తుబిడిలపై పుర్రె ఎముకల ముద్రీకరణ చేసి అలాగే జిఎస్టిని విపరీతంగా పెంచి బిడి పరిశ్రమ కుదేలు అయ్యేవిధంగా చేశారన్నారు. బిడిపరిశ్రమలో చేతినిండా పని దొరకక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తద్వారా కుటుంబ పోషణ భారమై దినదిన గండంగా గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబరు ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బిడికార్మికులను ఆదుకోవడానికి 4 వేల రూపాయల జీవనభృతి ఇస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇంతవరకు జీవన భృతి అమలు చేయకపోవడం విచారకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణం అమలు చేయాలని రేషన్ కార్డు లేనివారికి నూతన రేషన్ కార్డు ఇవ్వాలని ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి పది లక్షల రూపాయలు రుణాన్ని ఇవ్వాలన్నారు. బిడి పరిశ్రమలో పనిచేస్తున్న వివిధ కేటగిరీలకు చెందిన ఉద్యోగులందరికి జీవన భృతి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బిడివర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్, జిల్లా నాయకులు కిసన్, సాయిరెడ్డి, జిల్లా నాయకులు మురళి, గంగాధర్, కార్మికులు ,సుమారు 600 మందిబిడి కార్మికులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న విజిలెన్స్ డిపెండెంట్ ఉద్యోగాలు పరిష్కరించాలి

### బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ పటేల్

ప్రజాపక్షం/ రామగిరి : సింగరేణి కంపెనీలో పెండింగ్ లోఉన్న విజిలెన్స్ డిపెండెంట్ ఉద్యోగాలు త్వరగా పరిష్కరించాలని లేనియెడల కేంద్ర బొగ్గు గని శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ పటేల్ అన్నారు. సోమవారం రామగిరి మండలం సెంటనరి కాలనీలో శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణిలో పెండింగ్ లో ఉన్న విజిలెన్స్ కేసులో పరిష్కరించక ఇబ్బందులు గురి చేస్తున్నారని వీరందరిని తీసుకుని కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని కొన్ని సంవత్సరాలుగా కార్మిక కుటుంబాలు రోడ్డు మీద పడుతున్న కూడా సింగరేణి కంపెనీ వీరుని పట్టించుకోకపోవడం బాధాకరమని గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగాలు లేక కుటుంబాలు రెక్క ఆడితే కానీ డొక్కాడని పరిస్థితికి నెలకొందని అయినా కూడా సింగరేణి అధికారులు కార్మికుల గోడు వినడం లేదని కుమారుని కు లేక అల్లుడికో కూతురుకు ఉద్యోగమిద్దామనుకొని మెడికల్ అన్ ఫిట్ అయిన తర్వాత కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం ఇవ్వమంటే సింగరేణి కంపెనీ మీ పేర్లు తప్పు ఉన్నాయని మీ కులాలు వేరు ఉన్నాయని వారిని ఇబ్బంది గురి చేస్తూ ఉద్యోగం ఇవ్వడం లేదన్నారు.లేనిపక్షంలో 25 లక్షల రూపాయలు కూడా ఇవ్వకుండా కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని సింగరేణి యాజమాన్యం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అధికారుల తీరు మారడం లేదనిగతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ విజిలెన్స్ కేసులో పరిష్కరించాలని చెప్పినా కూడా వాళ్ల మాట వినలేదని ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐఎన్టిసి నాయకులు కూడా ఈ యొక్క సమస్యను పరిష్కరించడం లేదని వీరి సమస్యను పరిష్కరించకపోతే విజిలెన్స్ కేసులో ఉన్న కార్మిక కుటుంబ సభ్యులందరిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దగ్గరకు తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలాగా చూస్తామన్నారు .ఈ కార్యక్రమంలోబిజెపి సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్, కందుల రమేష్, అరుణ్, కుమార్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

ప్రజాపక్షం/రామగిరి : కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం కమాన్పూర్ మండలం జూలపల్లి గ్రామ యాదవ సంఘం సభ్యులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని యాదవసంఘం నాయకులు ప్రారంభించారు.ఈ శిబిరంలో 150 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు చేశారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ శ్రీకాంత్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... యాదవ సంఘ సభ్యులకు, స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే కాకుండా నిరంతర సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు బోసు తిరుపతి, జై కొమురయ్య, మాదాసి శివ, బి సాయి శంకర్, ఎం రవీందర్, జి జగన్, కే తిరుపతి, మాదాసి రాజ కుమార్, కటికి రెడ్డి హరీష్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, బొంగొని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేవి లలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం ..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :జిల్లా కేంద్రంలోని హరిహర క్షేత్ర మల్లన్న గుట్ట ఆలయంలో కొలువితీరిన దేవిలలిత పరమేశ్వరి అమ్మవారి ఆలయ వారికోత్సవం సోమవారం ఆలయ ధర్మకర్తలు అల్లోల వినోదమ్మ మురళీధర్ రెడ్డి ల ఆధ్వర్యంలో వైభవపేతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 108 కలశాలతో అమ్మవారికి పంచామృతాభిషేకం,కుంకుమార్చన,నూతన వస్త్ర అలంకరణ, కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ ప్రాంగణమంతా అమ్మ నామ స్మరణతో మారు మ్రోగింది,ఇదిలా ఉండగా ధనుర్మాస ఉత్సవాలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.నిత్య అన్నదానంలో భాగంగా అయ్యప్ప స్వాములకు భక్తులకు మహా అన్నదాన ప్రసాదాన్ని అందజేశారు.అనంతరం అన్నదానం చేయాలను కుంటే ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి నవయుగ మూర్తి,ఆలయ కోశాధికారి సామల వేణు గోపాల్ రెడ్డి,ఆలయ పూజారులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ధనుర్మాస మహోత్సవాలు

ప్రజాపక్షం/జగిత్యాల : ధనుర్మాసం ఆధ్యాత్మికంగా ప్రసిద్ధమైనది. సూర్యుడు ధనుస్సురాశిలో సంచరించే పుణ్యకాలమిది. ఈ మాసంలో తెల్లవారు జామునే తీర్థప్రాదాలను ఆచరించి దైవారాధన, ప్రదక్షిణ చేయడం ఆచారం. ఈ నెల 16 నుంచి ధనుర్మాసం ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. జగిత్యాల పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాయంలో నేటి నుంచి జనవరి 14 వరకు 30 రోజులపాటు ధనుర్మాస ఉత్సవాలకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఈ నెల రోజులు తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో తిరుప్పావై, శ్రీ లక్ష్మీ విష్ణుసహస్రనామ పారాయణం, నాయినాయిగ 16 వ పాశురం, క్షీరాభిషేకం, ముక్కోటి ఏకాదశి, కూడార్తె, శ్రీగోదారంగనాథ స్వామి కళ్యాణం తదితర కార్యక్రమాలు నిర్వంచనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు తరలివచ్చి ఉత్సవాలు విజయవంతం చేయాలని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ అర్చకులు తెలిపారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుంకుమ పూజ



ప్రజాపక్షం / చందుర్తి : చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాస కుంకుమ పూజలు అర్చకులు కందాలై వెంకటరమణా చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జనవరి 14వ తేది వరకు గోదాదేవి కి ప్రీతికరమైన ధనుర్మాస కుంకుమ పూజలు,ప్రతి రోజు ఉదయం 5 గంటలకు తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించి, జనవరి 14న భోగి పండగ సందర్భంగా శ్రీ గోదాదేవి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోమహిళలు,భక్తులుపాల్గొన్నా రు.

## మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లించాలని వినతి



**ప్రజాపక్షం/బోథ్** : మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బిల్లులతో పాటు కోడిగుడ్డు ధర ను 7 రూపాయల 50 పైసల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మధ్యాహ్నం బోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఎంఈఓ కె.పోశెట్టికి సోమవారం వినతి పత్రం సమర్పించారు. తమకు రావలసిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని అంతేగాకుండా కోడి గుడ్డు ధర గిట్టుబాలు కావడం లేదని కోడి గుడ్డుకు 7 రూపాయల 50 పైసలు చెల్లించాలని పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్న బోజన వంట ను నిలిపివేస్తున్నట్లు ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు.

## చంద్రమౌళీశ్వర ఉత్సవాల పూర్ణాహుతి, అన్నదాన సత్రం



**ప్రజాపక్షం/నందిపేట్** :నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామంలో శ్రీ చంద్రమౌళిశ్వర ఉత్సవాల పూర్ణాహుతి, అన్నదానసత్రం గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఉదయం రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం యజ్ఞం పూర్ణాహుతి జరిగింది. తరువాత పెద్ద ఎత్తున అన్నదాన సత్రం ఏర్పాటు చేశారు. రాత్రిపూట భజన కార్యక్రమం, మంగళవారం తెల్లవారుజామున స్వామివారి పల్లకిసేవ జరుగుతుందని పంతులు ప్రసాద్ జోషి తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి నగర అధ్యక్షుడిగా అడ్లూరి శ్రీరామ్

**ప్రజాపక్షం/బోధన్**:అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందూర్ విభాగ్ అభ్యాస కార్యక్రమం డిసెంబర్ 14,15వ తేదిలలో ఎస్ఎస్ఆర్ డిస్కావరీ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణానికి చెందిన అడ్లూరి శ్రీరామ్ ను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు బోధన్ ఎబివిపి అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అడ్లూరి శ్రీరామ్ 2001సంవత్సరం నుంచి ఎబివిపి కార్యకర్త, గతంలో ఏబీవీపీ ఇంజనీరింగ్ విద్యార్థులకు నిర్వహించే సృజన టెక్నోఫెస్ట్ ను ఉస్మానియా యూనివర్సిటీలో విజయవంతంగా నాలుగు సంవత్సరాల పాటు నిర్వహించారు. ఎబివిపి రాష్ట్ర స్థాయి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఎంటెక్, మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన శ్రీరామ్ ప్రస్తుతం నవీపేట్ ప్రభుత్వ పాల్ టెక్నిక్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. ఎబివిపి బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి విభాగ్ ప్రముఖ్ రెంజర్ల నరేష్, విభాగ్ సంఘటన మంత్రి రాజు, జిల్లా ప్రముఖ్ తలండే ఈశ్వర్ పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మ ణ్



**ప్రజాపక్షం/జగిత్యాల** : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మ ణ్ అన్నారు.జిల్లా కేంద్రంలో స్వామి వివేకానంద స్టేడియంలో ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా సీఎం కప్ క్రీడా పోటీలను ఆమె క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం ఉంటుందని, క్రీడల వల్లే మేదస్సు పెరుగుతుందని అన్నారు.అదే విధంగా ఆటలో రానిస్తే ఆరోగ్యంతో పాటు మేదస్సు వస్తుందన్నారు.క్రీడల్లో విద్యార్థులు పాఠశాలతో పాటు, గ్రామ స్థాయి నుంచి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి గారు మరియు జిల్లా వ్యవసాయ అధికారి రామ్ చందర్,ఎంపిడిఓ రమాదేవి, ఎంఇఓ వాసం భీమయ్య, ఎంఇఓ గాయత్రి, డివైఎస్ఓ కె రవికుమార్, మున్సిపల్ కమిషనర్ బి చిరంజీవి, స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్, చెట్పల్లి సుధాకర్,పీటీలు, విష్ణు ప్రసాద్, అజయ్, కృష్ణ ప్రసాద్, కోటేష్, వేణు, శశి, విజ్ఞాన్, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థూపం కూల్చివేయడం దుర్మార్గపు చర్య

* స్థల కేటాయింపుకై న్యూడెమోక్రసీ డిమాండ్




**ప్రజాపక్షం/గోదావరిఖని** : రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం సమీపాన ఉన్న కామ్రేడ్ రాములన్న స్తూపాన్ని కూల్చి వేయడాన్ని నిరసిస్తూ గోదావరిఖని పైలాన్ చౌరస్తా వద్ద సోమవారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టీయూ పెద్దపల్లి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ అధికారుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న, ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్‌లు మాట్లాడుతూ కార్మిక వర్గాల కోసం నిరంతరం పోరాడిన యోధుడి స్తూపాన్ని కూల్చివేయొద్దని విజ్ఞప్తి చేసిన అధికారులు పట్టించుకోలేదన్నారు. అభివృద్ధి పేరిటా అర్ధరాత్రి సమయంలో స్తూపం కూల్చివేయడం సరైందికాదన్నారు. కార్మిక వర్గాల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించవద్దని, స్తూపం నిర్మాణానికి మరొచోట స్థలం కేటాయించాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా నాయకులు బి.అశోక్, చిలుక శంకర్, ఎం.దుర్గయ్య, బి.బుచ్చయ్య, కొల్లూరి మల్లేశం, సమ్మెట తిరుపతి, ఐ.సాంబయ్య, ఆర్.రాయమల్లు, గుండు రాజయ్య, నర్సయ్య, ప్రవీణ్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## సిఎం కప్‌లో ఒలంపిక్ సంఘానికి చోటు లేదు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి** :డిసెంబర్ 16 నుంచి కలెక్టరేట్ మైదానంలో ప్రారంభమైన సిఎం కప్ క్రీడల పోటీలలో ఒలంపిక్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులను ఫ్రొటోకాల్‌లో మరిచిపోయారని నుడా చైర్మన్, జిల్లా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు పేరును కూడా ఇన్విటేషన్ కార్డులో వేకపోవటం ఏంటని చర్చ కొనసాగుతుంది. పేర్లు మరిచిపోయారా లేక వేయకపోవటం ఏమిటని చర్చ కొనసాగుఉతంది. పేర్లు మరిచిపోయారా లేక కావలని పెట్టలేదా ? ఒలంపిక్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులను సంప్రదించగా డివైఎస్ఓ ఫోన్ చేశారని కానీ ఇన్విటేషన్‌లో పేర్లు లేకపోవటంతో సిఎం కప్ ప్రారంభోత్సవానికి రాలేదని అలాగే ప్రోటోకాల్ విషయంలో కలెక్టర్‌ను కూడా సంప్రదిస్తామని జిల్లా ఒలంపిక్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. ఆటల పోటీలకు సంబంధించిన అధ్యక్ష, కార్యదర్శుల పేర్లను ప్రోటోకాల్ పాటించకపోవటం ఇది ఎవరి వైఫల్యం, మైదానంలో వ్యాయామ ఉపాధ్యాయులు కూడా ఒలంపిక్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులను పిలవకపోవటంపై గుసగుసలు వినిపిస్తున్నాయి.

## సైబర్‌క్రైమ్ బారిన పడిన వారు 'గోల్డెన్ అవర్'లో 1930కు ఫోన్ చేయండి

సింధూశర్మ




**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్** :సైబర్‌క్రైమ్ బారిన పడిన వారు గోల్డెన్ అవర్‌లో 1930 కు ఫోన్ చేసి సైబర్ క్రైమ్ నుండి రక్షించబడుతారని ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ అన్నారు. సోమవారం కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేసి శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం పొందటంలో రాష్ట్రస్థాయిలో జిల్లా 5వ స్థానంలో నిలిచిందన్నారు. జిల్లా కమీషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్ కేసులు గత కొంతకాలంగా పరిష్కారం కాకుండా కోర్టులలో, బ్యాంకులలో అపరిష్కృతంగా ఉన్న 174 కేసులలో మొత్తం రూ. 71,52,505 లను తేది 14.12.2024 నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో పరిష్కరించబడ్డాయన్నారు. వివిధ బ్యాంకులలో హోల్డ్ అయి ఉన్న డబ్బును జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఫిర్యాదుదారులకు వారి డబ్బులను ఇప్పించటానికి ఉత్తర్వులను జారీ చేశారు. 25 వేల కన్న ఎక్కువ నష్టపోయిన 131 కేసులలో రూ.6700221, 25 వేల కన్న తక్కువ నష్టపోయిన 43 కేసులలో రూ.452284, కోర్టు ఫైల్ చేసిన మొత్తం 174 కేసులలో రూ.7152505 బాధితులకు ఇప్పించామన్నారు. కావున సైబర్ క్రైమ్ బారిన పడిన వారు ఈ 'గోల్డెన్ అవర్'లో 1930 కు త్వరితగతిన ఫోన్ చేసి సమాచారం అందించగలరని సింధూశర్మ తెలిపారు.

## క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం...

కార్పొరేషన్ చైర్మన్

**ప్రజాపక్షం / బాన్సువాడ** :బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం జిల్లా స్థాయి సిఎం కప్ కుస్తీ పోటీలను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమని భావించి క్రీడాకారులకు మెరుగైన వసతులు సౌకర్యాలు కల్పించడానికి 200 కోట్లు బడ్జెట్లో కల్పించడం జరిగిందన్నారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలుగులోకి తీసుకరావడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిడి వెంకట్, మున్నూరు కాపు సంఘ నాయకులు మామిండ్ల అంజయ్య, ఆకుల శ్రీనివాస్, పిఇటిలు కాశిరాం, అనిల్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## 56 పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

సగానికిపైగా అభ్యర్థులు గైర్హాజరు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి**:జిల్లాలో ఆది, సోమవారాల్లో రెండు రోజుల పాటు నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 56 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. జిల్లాలో 26,977 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా మొదటి రోజు 13273 మంది హాజరయ్యారు. రెండో రోజు ఉదయం 12,930 మంది, మధ్యాహ్నం 12,922 మంది పరీక్షలు రాశారు. తెల్లవారుజామున జడ్పీ కార్యాలయంలో స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన ప్రశ్నాపత్రాలను రూట్ల వారీగా పోలీసు బందోబస్తు నడుమ పరీక్ష కేంద్రాలకు తరలించారు. అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, స్ట్రాంగ్ రూం ఇంచార్జి పవన్ కుమార్, డిసిపి లక్ష్మి నారాయణ, ఏసిపి విజయ్ కుమార్, ఆర్ఐ సురేష్ ఆద్వర్యంలో స్ట్రాంగ్ రూంలు సీలు తీశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కో ఆర్డినేటర్లు వరలక్ష్మి , సతీష్, కలెక్టరేట్ సూపరిండెంట్ కాళిచరణ్ తదితరులున్నారు.

## మల్లన్న ఆలయంలో పలువురు నాయకులు ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం** : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మల్లన్న ఆలయంలో సోమవారం పలువురు నాయకులు మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ తెలంగాణ జన సమితి పార్టీ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, నేమూరి సత్యనారాయణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూదిగం గంగాధర్, మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కంతి మోహన్, కలాల ప్రవీణ్, చిన్న రాజన్న, ముక్కెర గోపాల్, బండి రాజేష్, తిప్పిరి అశోక్, కుంట రాము, కుంట పెద్ద రాజం, కుంట చిన్నరాజం యాదవ్, భీమయ్య, రమేష్, దినేష్, మల్లయ్య, మహేందర్, పవన్ భక్తులు పాల్గొన్నారు.

## సేవారత్న అవార్డు పొందిన 'కత్తెరమల్ల'



**ప్రజాపక్షం/రామగుండం** : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం సోమనపల్లికి చెందిన కత్తెరమల్ల రాజలింగం తన భార్య దివంగత కత్తెరమల్ల రాజేశ్వరీ పేరిటా సేవా ట్రస్టు ఏర్పాటు చేసి సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకుగాను న్యూదిలీల్లో సోమవారం బహుజన సాహిత్య అకాడమీ వారు రాజలింగంకు సేవా రత్న అవార్డును అందజేశారు. దిలీల్లో అకాడమీ 17వ వార్షిక సమావేశంలో ఈ పురస్కారాన్ని రాజలింగంకు అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాక్రిష్ణ, తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాదే వెంకటేషలుఅందజేశారు. వీరికి రాజలింగం కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ ఈ అవార్డుతో తనపై మరింత భారం పెరిగిందని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడ్తానన్నారు.